క్లుప్తంగా

ఓటమి విజయానికి నాంది కావాలి



బాన్సువాడ రూరల్: క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓటమి విజయానికి నాంది కావాలని బాన్సువాడ సబ్ కలెక్టర్ కిరణ్మయి అన్నారు. గురువారం బోర్లం క్యాంపులో జరుగుతున్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల జోనల్ స్థాయి క్రీడా పోటీల ముగింపు కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. వివిధ పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. విద్యార్థులు విద్యతో పాటు క్రీడలపై దృష్టి సారించాలన్నారు. సీఐ మండల అశోక్ విజేతలకు బహుమతులు అందజేశారు. వివిధ పాఠశాలల ప్రిన్సిపాళ్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక



కామారెడ్డి టౌన్: జిల్లా కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు అరుణ్, వెంకటేశ్ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి హీరాలాల్, హెచ్ఎం నరహరిరాజు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియంలో గురువారం నిర్వహించిన జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలలో వారు ఎంపికైనట్లు పేర్కొన్నారు.ఈనెల 15 నుంచి 17 వరకు ఖమ్మంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు.

వాలీబాల్ పోటీలకు..



రాజంపేట: రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు తలమడ్ల పాఠశాల విద్యార్థిని రంగా శ్రీకృతిని ఎంపికైనట్లు హెచ్ఎం దొమ్మటి భిక్షపతి తెలిపారు. పాఠశాలలో గురువారం నిర్వహించిన తల్లిదండ్రుల, ఉపాధ్యాయుల సమావేశంలో విద్యార్థినిని హెచ్ఎం, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ నెల 16 నుంచి 18 వరకు మెదక్‌లో నిర్వమించే రాష్ట్రస్థాయి పోటీల్లో విద్యార్థిని పాల్గొంటుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో లత, భగత్, చక్రపాణి, దయాకర్, ఆంజనేయులు, ఎ నారాయణ, ప్రభాకర్, కె నారాయణ, వనిత, నర్సింహారెడ్డి, అనిత, నర్సింహులు, బాలయ్య, రజిత పాల్గొన్నారు.

పేట్‌సంగెం విద్యార్థులు..



గాంధారి: రాష్ట్రస్థాయి అండర్-14 బాల బాలికల వాలీబాల్ పోటీలకు జడ్పీ ఉన్నత పాఠశాల పేట్‌సంగెం విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల పీఈటీ లక్ష్మణ్ తెలిపారు. ఈ నెల 16 నుంచి 18 వరకు మెదక్‌లో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో బుక్యా అర్జున్, బస్సీ అర్జున్, మధుప్రియ, దీపిక ఎంపికైనట్లు పేర్కొన్నారు. వీరు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకుడికి డాక్టరేట్



బాన్సువాడ రూరల్: మండలంలోని శ్రీరాం నారాయణ ఖేడియా ప్రభుత్వ డిగ్రీకళాశాలలో రసాయనశాస్త్రం అధ్యాపకుడు భగవాన్‌రెడ్డి డాక్టరేట్ పొందారు. ఎస్‌జేజేటీ యూనివర్సిటీలో 'ఏ స్టడీ ఆన్ కెమికల్ అనాలసిస్ ఆన్ మూసి రివర్ అండ్ ఇట్ ఇంపాక్ట్' అనే అంశంపై డాక్టర్ తుమాటి శ్రీనివాస్‌రావు పర్యవేక్షణలో పరిశోధన పత్రం సాధించినందుకు డాక్టరేట్ ప్రదానం చేశారని ఆయన తెలిపారు. అనంతరం భగవాన్‌రెడ్డిని ప్రిన్సిపాల్ వేణుగోపాల్‌స్వామి, వైస్ ప్రిన్సిపాల్ గులాం ముస్తఫా, అధ్యాపకులు చిరంజీవి, మోహన్‌రావు, శ్రీనివాస్, బాలరాజు, వినయ్‌కుమార్, విఠల్, సుధాకర్‌రెడ్డి అభినందించారు.

మండల వ్యవసాయ అధికారిగా భవాని



నస్రుల్లాబాద్: మండల వ్యవసాయ అధికారిగా ఆర్ భవాని గురువారం బాధ్యతలు స్వీకరించారు. మండల రైతులకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా ఆమెకు జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ దివిటి శ్రీనివాస్ యాదవ్ అభినందనలు తెలిపారు.

ఘనంగా బాలల దినోత్సవం



భిక్కనూరు శ్రీచైతన్య విద్యానికేతన్‌లో..



కొమలంచ అంగన్‌వాడీ కేంద్రంలో..



నిజాంసాగర్ ప్రాజెక్టు వద్ద విద్యార్థులు



పాల్వంచ మండలం భవానిపేట ఉన్నత పాఠశాలలో..



పిట్లం గౌడ సంఘం ఆధ్వర్యంలో..



గాంధారిలో నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు



బీబీపేట ప్రభుత్వ పాఠశాలలో..



నాగిరెడ్డిపేట్: మోడల్‌స్కూల్‌లో..

దేశ తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని అన్ని గ్రామాల్లో గురువారం ఘనంగా బాలల దినోత్సవం నిర్వహించారు. పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాల్లో బాలల దినోత్సవ వేడుకలు చేపట్టారు. నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలు పాఠశాలల్లో నిర్వహించిన పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పాఠశాలల్లో విద్యార్థులు స్వయంపాలన దినోత్సవం చేపట్టారు. - సాక్షి నెట్‌వర్క్



పెద్దకొడప్‌గల్‌లో మాట్లాడుతున్న జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు



తాడ్వాయి మండలం కృష్ణాజీవాడి పాఠశాలలో..



సదాశివనగర్ శ్రీవాణి విద్యాలయంలో..



ఎల్లారెడ్డి బాలికల పాఠశాలలో..



నస్రుల్లాబాద్ అంగన్‌వాడీ సెంటర్‌లో..



నస్రుల్లాబాద్: ప్రాథమిక పాఠశాలలో..



బాన్సువాడ కొత్తాబాది ఉన్నత పాఠశాలలో..



మద్నూర్‌లో ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు



నస్రుల్లాబాద్: వెంకటసాయి పాఠశాలలో..



మంజీరా పాఠశాలలో..



ఎల్లారెడ్డి: మల్లయ్యపల్లి పాఠశాలలో..



రాజంపేట: బస్వన్నపల్లి ఎస్‌పీఆర్‌కే పాఠశాలలో..

వేధింపులకు గురైతే ఫిర్యాదు చేయాలి



కామారెడ్డి టౌన్: మహిళలు, విద్యార్థినులు వేధింపులకు గురైతే వెంటనే షీం టీం, పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఎస్పీ సింధుశర్మ సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని గర్ల్స్ హైస్కూల్‌లో నిర్వహించిన బాలల దినోత్సవాలకు హాజరై మాట్లాడారు. సైబర్ క్రైం నేరాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సీఐ చంద్రశేఖర్‌రెడ్డి, ఉపాధ్యాయులు తుమ్మ రమేశ్, విద్యార్థినులు పాల్గొన్నారు.

ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ విద్య



భిక్కనూరు: ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా బోధన జరుగుతోందని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్‌రెడ్డి అన్నారు. మండలంలోని జంగంపల్లి గ్రామంలో మాజీ ఎంపీటీసీ బాల్‌నర్సవ్వ రామస్వామి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు స్టేషనరిని గురువారం అందజేశారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో బీంరెడ్డి, సుధాకర్‌రెడ్డి, నర్సింలు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

మహిళా శక్తి వారోత్సవాలు

రాజంపేట: మండల కేంద్రంలో గురువారం మహిళా శక్తి వారోత్సవాల్లో భాగంగా ఐకేపీ ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు ఇంటింటికి తిరిగి సర్వే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం ఉద్దేశాలను వివరిస్తూ గ్రామ సంఘంలోకి నూతన సభ్యులను ఆహ్వానించారు. కార్యక్రమంలో డీపీఎం ఐబీ సుధాకర్, ఏపీఎం సాయిలు సీసీ శ్రీనివాస్, వీవోఏలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటి సర్వేకు ప్రజలు సహకరించాలి

బాన్సువాడ/ బాన్సువాడ రూరల్/ కామారెడ్డి రూరల్: ఆర్థిక, సామాజిక, రాజకీయ, విద్య, ఉపాధి, కుల వివరాల సేకరణకు నిర్వహిస్తున్న ఇంటింటి కుటుంబ సర్వేకు ప్రజలు అధికారులకు సహకరించాలని ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ సూచించారు. గురువారం తాడ్కోల్ శివారులోని డబుల్ బెడ్ రూం ఇళ్లలో కొనసాగుతున్న ఇంటింటా కుటుంబ సర్వేను పరిశీలించారు. ఇళ్లకు సర్వే కోసం వచ్చే అధికారులకు ప్రజలు సహకరించాలని, కుటుంబ సభ్యులు దగ్గరుండి అధికారులకు పూర్తి వివరాలు అందించాలని అన్నారు. ఆయన వెంట నాయకులు జహీర్, నందకిశోర్, వెంకట్, రయీస్, అఫ్రోజ్, అధికారులు మల్లికార్జున్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, తుల శ్రీనివాస్, వనజ తదితరులు ఉన్నారు.

బాన్సువాడ సబ్ డివిజన్‌లో సామాజిక, ఆర్థిక, విద్య, కులగణన సర్వే సజావుగా సాగుతోందని బాన్సువాడ సబ్ కలెక్టర్ డాక్టర్ కిరణ్మయి అన్నారు. కొయ్యగుట్ట గ్రామంలో కొనసాగుతున్న సర్వేను పరిశీలించారు. ఎన్యూమరేటర్ రాహేలాబేగంకు పలు సూచనలు చేశారు. ప్రజలు సర్వేకు సహకరించాలని కోరారు.



తాడ్కోల్‌లో సర్వేను పరిశీలిస్తున్న ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్

కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని సరంపల్లి, పాతరాజంపేట గ్రామాల్లో నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే కొనసాగుతోంది. ఈ సందర్భంగా ఎంపీడీవో నాగవర్ధన్ ఎన్యుమరేటర్లకు సర్వే విధానంపై పలు సూచనలు చేశారు. ఆకుల రూప రవికుమార్, ఎన్యుమరేటర్లు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అనాథ ఆశ్రమానికి విరాళం అందజేత



కామారెడ్డి అర్బన్: ఎన్‌పీడీసీఎల్ ఉద్యోగుల సంక్షేమ ట్రస్ట్ ద్వారా ప్రతినెలా ఉద్యోగుల వేతనాల నుంచి విరాళాలు సేకరించి అనాథ, వృద్ధాశ్రమాలు, స్వచ్ఛంద సేవా సంస్థలకు అందిస్తున్నట్లు జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ ఎన్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. గురువారం ఎస్సీ ఉమెన్స్ వెల్ఫేర్ సోషల్ సర్వీసెస్ సొసైటీ క్యాసంపల్లి శివారులోని వృద్ధాశ్రమానికి రూ. 20వేల ఆర్థికసాయాన్ని ఎస్ఈ అందజేశారు. కార్యక్రమంలో అకౌంట్స్ అధికారి రాజశేఖర్, డీఈలు కళ్యాణచక్రవర్తి, విజయసారథి, ఏడీఈ కిరణ్‌చైతన్య, ఏఏవో గురుమూర్తి, ఏఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



మాచారెడ్డి: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని కామారెడ్డి డీఎస్పీ నాగేశ్వర్‌రావు సూచించారు. మండలంలోని ఎల్లంపేటలో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమాన్ని పోలీస్, అటవీ శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. డయల్-100, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. అటవీ ఉత్పత్తులను సంరక్షించాలని డీఆర్వో దివ్య కోరారు. సరైన ధ్రువపత్రాలు లేని పలు వాహనాలను సీజ్ చేశారు. అటవీ శాఖ అధికారులు రమేశ్, ఎస్సైలు అనిల్, రాజు, నరేశ్, పుష్పరాజ్, ప్రభాకర్ పోలీస్, అటవీ శాఖ సిబ్బంది ఉన్నారు.

తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా

భిక్కనూరు: బీడీ కార్మికులకు ఎలాంటి ఆంక్షలు లేకుండా జీవనభృతి చెల్లించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రంలో తెలంగాణ బహుళ జన బీడీ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బీడీ కార్మికులు గురువారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధరాములు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తహసీల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి తహసీల్దార్ శివప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కార్మిక సంఘం నేతలు నాగారపు ఎల్లయ్య, ఆంజనేయులు, సయ్యద్, గంగాధర్, కుర్రి లింగం, వెంకటలక్ష్మి, అనసూయ తదితరులు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నేతలు

సమాచార హక్కు చట్టం ప్రజలకు వజ్రాయుధం



భిక్కనూరు: సమాచార హక్కు చట్టం ప్రజలకు వజ్రాయుధం వంటిందని సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ ఎంఏ సలీం అన్నారు. మండలంలోని కేజీబీవీలో సమాచార హక్కు చట్టం గురించి విద్యార్థినులకు గురువారం అవగాహన కల్పించారు. ఈ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత అవినీతి, అక్రమాలు తగ్గు ముఖం పట్టాయన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హారిక, న్యాయవాదులు శ్రీనివాసరావు, సతీశ్ కుమార్, స.హ.పరిరక్షణ కమిటీ మండల మహిళా కార్యదర్శి నవనీత తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



సదాశివనగర్: రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వ్యవసాయాధికారి తిరుమల ప్రసాద్ సూచించారు. మండలంలోని అడ్లూర్ ఎల్లారెడ్డిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతులు పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించకుండా తగు చర్యలు తీసుకోవాలన్నారు. మండల వ్యవసాయాధికారి ప్రజాపతి, విండో చైర్మన్ సదాశిరెడ్డి, విండో సీఈవో భైరయ్య, ఆకుల సిద్ధిరాములు, విండో డైరెక్టర్లు, రైతులు పాల్గొన్నారు.

ఎకరాకు పది క్వింటాళ్లకు అనుమతి

నిజాంసాగర్: వానకాలం సీజన్‌లో రైతులు పండించిన సోయా కొనుగోళ్లకు ఆరు నుంచి పది క్వింటాళ్ల వరకు ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్లు జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతరావు తెలిపారు. గురువారం సాయంత్రం ఎమ్మెల్యే 'సాక్షి'కి ఫోన్ ద్వారా తెలిపారు. సోయా పంటకు మద్దతు ధర తో పాటు ప్రభుత్వ పరంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఎకరాకు ఆరు క్వింటాల వరకు సోయా సేకరణకు ప్రభుత్వం అనుమతి ఇవ్వగా 10 క్వింటాళ్ల వరకు సోయా సేకరణ చేయాలని ఎమ్మెల్యే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మంత్రి ఎకరానికి 10 క్వింటాళ్ల వరకు రైతుల నుంచి సోయా సేకరించాలని ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే చొరవతో పది క్వింటాళ్ల సోయా సేకరణకు అనుమతించడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. సోయా సేకరణకు అనుమతి ఇవ్వడంతో ఎమ్మెల్యేకు, మంత్రికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

డ్రెయినేజీలపై చేపట్టిన నిర్మాణాలను తొలగించాలి



బాన్సువాడ: బాన్సువాడ మున్సిపాలిటీ పరిధిలో డ్రెయినేజీలపై చేపట్టిన నిర్మాణాలను వెంటనే తొలగించాలని పలువురు వ్యాపారస్తులకు మున్సిపల్ అధికారులు గురువారం నోటీసులు జారీ చేశారు. తాడ్కోల్ చౌరస్తా నుంచి వాసవి స్కూల్ వరకు, చాకలి ఐలమ్మ విగ్రహం నుంచి ఐస్ ఫ్యాక్టరీ వరకు ఇరువైపులా వ్యాపారస్తులు డ్రెయినేజీలపై చేపట్టిన నిర్మాణాలను వెంటనే తొలగించాలని సూచించారు. ఏడు రోజుల్లో నిర్మాణాలను తొలగించకుంటే మున్సిపాలిటీ ఆధ్వర్యంలో తొలగిస్తామని జూనియర్ అసిస్టెంట్ తుల శ్రీనివాస్ అన్నారు. నిర్మాణాలు, రేకుల షెడ్లు, స్లాబులు తొలగించేందుకు అయ్యే ఖర్చును వ్యాపారస్తుల వద్ద వసూలు చేస్తామని అన్నారు.

న్యాక్ గుర్తింపునకు కృషి చేయాలి



భిక్కనూరు: తెలంగాణ యూనివర్సిటీని న్యాక్ గుర్తించే విధంగా అధ్యాపకులు, విద్యార్థులు కృషి చేయాలని ఐక్యూఏసీ డైరెక్టర్ డాక్టర్ నాగరాజు అన్నారు. గురువారం ఆయన భిక్కనూరు మండలంలోని తెలంగాణ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్‌లో నిర్వహించిన అంతర్గత నైపుణ్య కమిటీ అవగాహన సమావేశానికి హాజరై మాట్లాడారు. యూనివర్సిటీని న్యాక్ గుర్తించే విధంగా అన్ని విభాగాలు అభివృద్ధిపై నివేదికలు తయారు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ రాజేశ్వరి, హాస్టల్ వార్డెన్లు యాలాద్రి, సునీత, అధ్యాపకులు వీరభద్రం, వైశాలి, సరిత, కిషన్, ఇంద్రకిరణ్, రమాదేవి, నిరంజన్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటించాలి

సదాశివనగర్: రైతులు ఆధునిక వ్యవసాయ పద్ధతులను పాటించాలని వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్త అనిల్‌రెడ్డి సూచించారు. గురవారం మండలంలోని అడ్లూర్‌ఎల్లారెడ్డిలో ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు ఆర్ఏడబ్ల్యూపీ కార్యక్రమాన్ని నిర్వహించారు. విండో చైర్మన్ సదాశివరెడ్డి, మాజీ మండల కోఆప్షన్ ఇర్షదొద్దీన్, రైతులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తుల అందజేత

దోమకొండ: మండల కేంద్రంలోని శివరాంమందిర్ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు గురువారం ఎన్ఆర్ఐ సోమ లక్ష్మి రూ.35 వేల విలువైన మెటీరియల్‌ను అందజేశారు. అమెరికాలో స్థిరపడ్డ సోమ లక్ష్మి కుమారుడు అభిరాం పేరిట పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్, నోట్ బుక్స్‌లను ఎంఈవో విజయ్‌కుమార్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు ప్రభావతి, గాలి సంతోష్‌కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాల ఏర్పాటు

భిక్కనూరు: మండల కేంద్రంలో ఇటీవల జరిగిన పలు ఘటనలను దృష్టిలో ఉంచుకొని యూత్ ఫర్ యూనిటీ ఆధ్వర్యంలో గ్రామంలోని పలు చట్లో సీసీ కెమెరాలను గురువారం ఏర్పాటు చేశారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు, గ్రామంలోని పలు చోట్ల వీటిని ఏర్పాటు చేయించారు. పలువురు గ్రామస్తులు వీరిని అభినందించారు.

బీర్కూర్ ఏఎంసీ చైర్‌పర్సన్‌గా శ్యామల

బాన్సువాడ: బీర్కూర్ మార్కెట్ కమిటీ పాలకవర్గాన్ని నియమిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. బీర్కూర్, నస్రూల్లాబాద్ మండలాలకు బీర్కూర్ మార్కెట్ కమిటీ ఉంది. ఉమ్మడి మండలాలకు ఒక్కో టర్మ్ ఒక్కో మండలానికి చైర్మన్ పదవీని కేటాయిస్తున్నారు. బీర్కూర్ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా దుర్కి తాజా, మాజీ సర్పంచి శ్యామలను నియమించారు. వైస్ చైర్మన్‌గా యామ రాములు, డైరెక్టర్లుగా గొర్రెపాటి రాంబాబు, బి సాయిలు, సంధ్యానాయక్, షేక్ ఇక్బాల్, పెద్ద రాజు, మారుతిరెడ్డి, బోరంచ హన్మంత్‌రెడ్డి దరావత్ అంబర్‌సింగ్, మాడ కాశీరాం, శ్రీధర్, కొట్టూరి హన్మండ్లును నియమించారు. త్వరలో ప్రమాణ స్వీకారానికి ఏర్పాట్లు చేయనున్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం

పిట్లం: మండలంలో అన్నారం గ్రామంలో పిట్లం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం ఉదయం ఉచిత మధుమేహ వైద్య శిబిరం నిర్వహించారు. మధుమేహ దినోత్సవం సందర్భంగా వైద్య శిబిరాన్ని నిర్వహించినట్లు క్లబ్ కోశాధికారి బాలు తెలిపారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబులెన్స్ వాహనాల్లో ఉపాధి అవకాశాలు

సదాశివనగర్: 108,102 అంబులెన్స్ వాహనాల్లో నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు ఈఎంఈ తిరుపతి, పీఎం మధుకుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అభ్యర్థులు విద్యార్హతకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఆధార్ కార్డుతో కామారెడ్డి జిల్లా కేంద్రంలోని తహసీల్ కార్యాలయంలో ఈ నెల 16న నిర్వహించే ఇంటర్వ్యూకు హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు 9100799153, 8074652252 నంబర్లను సంప్రదించాలన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
కామారెడ్డి & ఎల్లారెడ్డి
96034 62494
99122 20764
Office mail : nzbadvt@gmail.com

సాక్షి
పాఠక మహాశయులకు విజ్ఞప్తి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షికి బదులుగా ఇతర దిన పత్రికలు వేస్తున్న యెడల ఈ ఫోన్ నంబర్లకు ఉదయం 7.00 గం॥ల నుండి రాత్రి 8.00 గం॥ల లోపు తెలుపగలరు. వెంటనే తగు చర్యలు తీసుకోబడును.
బాన్సువాడ: యం. మధుసూదన్ : 9951027699
ఎల్లారెడ్డి: డి. యల్. ఎస్. గౌడ్ : 6300453108
కామారెడ్డి : కె. రాజు : 9949699861
టోల్ ఫ్రీ నెం. 1800 425 9899